# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

గురువారం 04 09 2025


సంపుటి 1 సంచిక 126

పేజీలు : 02

UDYAM / TS-09-0148996


## చరిత్రలో ఈ రోజు





**1825:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు దాదాభాయి నౌరోజీ జననం. (మ. 1917) (చిత్రంలో)

**1906:** మాలిక్యులర్ బయాలజీకి మార్గదర్శకుడు మాక్స్ డెల్‌బ్రక్ జననం

**1935:** తెలుగు రచయిత కొమ్మూరి వేణుగోపాలరావు జననం

**1965:** వైద్య నిపుణుడు, నోబెల్ బహుమతి గ్రహీత ఆల్బర్ట్ స్విట్జర్ మరణం (జ. 1875).

**1971:** దక్షిణాఫ్రికా క్రికెట్ క్రీడాకారుడు లాన్స్ క్లూసెనర్ జననం.

**1999:** పోలీస్ ఉన్నతోద్యోగి చదలవాడ ఉమేశ్ చంద్ర మరణం (జ. 1966).

**2007:** తెలుగు సినిమా నటి వై. రుక్మిణి మరణం.

**2007:** నాటక, సినీ కథా రచయిత, జ్యోతిష శాస్త్ర పండితుడు భమిడిపాటి రాధాకృష్ణ మరణం (జ. 1929)

# ప్రతి పదివేల మందికి ఒక్కటే



పబ్లిక్ టాయిలెట్లు సరిగా లేక హైదరాబాద్‌లో ప్రజలు ఇబ్బందులు

భాగ్యనగరంలో 1.2 కోట్ల మందికి 1,385 పనిచేసే టాయిలెట్లు మాత్రమే

80 శాతం.. నిర్లక్ష్యం, నిర్వహణ లేకపోవడం వల్ల మరుగున

పని చేయకుండా పడి ఉన్న 1370 టాయిలెట్లు

పునరుద్ధరించడానికి జూన్‌లో ప్రతిపాదనలు సిద్ధం చేసిన జీహెచ్ఎంసీ

**దశ, హైదరాబాద్**

పబ్లిక్‌టాయిలెట్లు సరిగాలేక హైదరాబాద్‌లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు 10 వేల మందికి ఒక టాయిలెట్ మాత్రమే అందుబాటులో ఉంది. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. గతంలో ప్రారంభించిన అనేక టాయిలెట్లు దయనీయ స్థితిలో ఉన్నాయి. చెత్త పేరుకుపోయి, తలుపులు విరిగి, పనిరాకుండా పడి ఉన్నాయి. సులభ్ కాంప్లెక్సుల నిర్వహణపై కొంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పని మీద బయటకు వెళ్లిన సమయంలో కడుపు ఉబ్బి ఇబ్బంది పడ్డారా? కాంక్రీటు జంగల్‌లో మూత్రం పోయడానికి సరైన టాయిలెట్లు లేకపోవడం వల్ల ఇబ్బందికి గురయ్యారా?.. అయితే ఈ సమస్య ఎదుర్కొన్నది మీరొక్కరే కాదు. దేశవ్యాప్తంగా హైదరాబాద్ లాంటి మహానగరాలు, పట్టణాల్లో ఉన్న అనేక మంది ఇలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా భాగ్యనగరంలో 1.2 కోట్ల మందికి 1,385 పనిచేసే టాయిలెట్లు మాత్రమే ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. ఫలితాలు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఫలితం ఎందుకు రావడం లేదు? ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనలో మేటిగా ఉన్న నార్వే, టర్కీ, జపాన్ లాంటి దేశాల నుంచి మనం ఏం నేర్చుకోవాలి అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

హైదరాబాద్‌లో 2025 ఫిబ్రవరి నాటికి 1,386 పబ్లిక్ టాయిలెట్లు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అంచనాల ప్రకారం నగరంలో 9000లకు పైగా శౌచాలయాలు ఉండాలి. 2018లో జీహెచ్ఎంసీ 7,500 టాయిలెట్లను నిర్వహించేది. ఇప్పుడు దాదాపు 80 శాతం.. నిర్లక్ష్యం, నిర్వహణ లేకపోవడం వల్ల మరుగున పడ్డాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. హైదరాబాద్‌ను బహిరంగ మలవిసర్జన రహితంగా ఇప్పటికే ప్రకటించడం. మరి భాగ్యనగరం ఓపెన్ డెఫికేష్ ఫ్రీగా ఉందా? నార్వేతో పాటు స్వీడన్, డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్.. యురోపియన్ దేశాల్లో టాయిలెట్లను 'పబ్లిక్ డిగ్నిటీ'గా భావిస్తారు. స్వీడన్‌లో ఉన్న టాయిలెట్లు వాటి ప్రత్యేక డిజైన్‌లు, శుభ్రతకు ప్రసిద్ధి. స్టాక్‌హోమ్ వంటి నగరాల్లో సెల్ఫ్‌క్లీన్ పబ్లిక్ టాయిలెట్లు ఉంటాయి. ఒకరు వాడిన తర్వాత.. వాటికవే ఫ్లష్ చేసుకుంటాయి. డిస్‌ఇన్ఫెక్ట్ చేసుకుంటాయి. ఫిన్‌లాండ్ రాజధాని హెల్సింకిలో టాయిలెట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆన్‌లైన్, యాప్స్ ద్వారా తెలుసుకోవచ్చు. రైల్వే స్టేషన్లు, బస్‌స్టాప్ వంటి ట్రాన్స్‌పోర్ట్ హబ్‌ల్లో టాయిలెట్లను క్లీన్గా మెయింటేన్ చేస్తారు. టర్కీలో స్క్వాట్ స్టైల్ (ఇండియన్ స్టైల్) టాయిలెట్లనే ఉపయోగిస్తారు. పబ్లిక్ ప్రాంతాల్లోనూ ఇలాంటివే ఉంటాయి. హైదరాబాద్ లిమిట్స్‌లో ఉన్న పబ్లిక్ టాయిలెట్లలో.. పని చేయకుండా పడి ఉన్న 1370 టాయిలెట్లను పునరుద్ధరించడానికి 2025 జూన్‌లో ప్రతిపాదనలు సిద్ధం చేసింది జీహెచ్ఎంసీ. దీని ప్రకారం ప్రీ ఫ్యాబ్రికేటెడ్ టాయిలెట్స్, ఆర్‌సీసీ టాయిలెట్లు, ఈటాయిలెట్స్, షీటాయిలెట్స్, బయో టాయిలెట్స్‌ను అవి ఉన్నచోటునే రీడిజైన్, రీఫర్బిష్ చేస్తారు. ఇలా జరగాలంటే ప్రజల పన్నులకు ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండాలి. నియమనిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పౌరులు కూడా ప్రజా ఆస్తుల పట్ల సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలి. పరిశుభ్రత ప్రజా ఉద్యమంగా మారే వరకు.. కడుపు ఖాళీ చేసేందుకు అవస్థలు పడాల్సిందే!

# కవిత రాజీనామా



**సంతోష్ రావు ధన దాహానికి అడ్డు అదుపు లేదు.!**

**టార్చర్ చేసింది సంతోష్.. చెడ్డ పేరు మాత్రం కేటీఆర్ కు**

**హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రామన్న ట్యూబ్ ను మేనేజ్ చేస్తారు.**

**750 కోట్ల విల్లా ఎక్కడిది తనికి?: ప్రెస్ మీట్‌లో కల్వకుంట్ల కవిత బాంబులు**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ, కేసీఆర్ మరో మేనల్లుడు అయిన జోగినపల్లి సంతోష్ కుమార్ మీద కూడా కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేశారు. బీఆర్ఎస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ పదవికి కూడా కవిత రాజీమానా చేశారు. తన రాజీనామా లేఖను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి పంపించారు. సంతోష్ రావు దన దాహానికి అడ్డు అదుపు లేదు. సిరిసిల్ల ఇసుక లారీ కేసులో దళితులను టార్చర్ చేసింది సంతోష్, చెడ్డ పేరు మాత్రం కేటీఆర్ కు ఇచ్చారు. ముందులో మంచింగ్ చేయడానికి ఒకడు ఉండాలి వీడు వాడే. అంటూ కవిత తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. సంతోష్‌కు ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు. ఇప్పుడు షాట్. ఇది నాకు చెప్పింది పల్లా రాజేశ్వర్ రెడ్డి. 750 కోట్ల విల్లా ఎక్కడిదితనికి? నవీన్ రావు ఎమ్మెల్సీకి పదవి ఎలా వచ్చింది.. సంతోష్ వాళ్ళ. హరీష్ రావు, సంతోష్ రావులు తలో వర్గం మేంటేయిన్ చేస్తూ కాంగ్రెస్, బీజేపీ లతో కుమ్మక్కు అయి బిఆర్ఎస్ ఓడిపోయేలా చేశారు. చివరకు కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోయేలా చేశారు. హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రాం అన్న యూట్యూబ్ ను మేనేజ్ చేస్తారు. రాం అన్నకు చెప్తున్న నువ్వు కూడా హరీష్ రావు లాగా నేర్చుకో. కూతురిగా చెప్తున్న వీళ్ళను పార్టీలో ఉంచుకుంటే వీళ్లు మిమ్మల్ని కూడా మింగేస్తారు. వీరు ఇద్దరు మేక వన్నె పులులు. అంటూ కవిత, కేసీఆర్ మేనల్లుళ్లు అయిన హరీశ్ రావు, సంతోష్ రావు లపై ధ్వజమెత్తారు.

### రేపు కేసీఆర్, కేటీఆర్‌కూ నా పరిస్థితే

హరీష్ రావు కుట్రలో భాగంగానే తనను పార్టీ నుంచి బయటకు పంపేలా చేశారని కేసీఆర్ కుమార్తె కవిత ఆరోపించారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావును పూర్తి స్థాయిలో టార్గెట్ చేశారు. రేపు కేసీఆర్, కేటీఆర్ లను కూడా తన లాగే పార్టీ నుంచి బయటకు పంపుతారని.. పార్టీని హరీష్ రావు హస్తగతం చేసుకుంటారని కవిత జోస్యం చెప్పారు. కేసీఆర్ వెంట..హరీష్ మొదటినుంచి లేరన్నారు. బంగారు తెలంగాణ అంటే హరీష్, సంతోష్ ఇంట్లో బంగారం ఉంటే..బంగారు తెలంగాణ అవుతుందా అని ప్రశ్నించారు. ఏ పని అయినా చెడగొట్టడానికే సంతోష్ ఉంటారన్నారు. సంతోష్ మోకిలాలో 750 కోట్ల ప్రాజెక్టును చేపట్టారన్నారు. గ్రీన్ ఇండియా పేరుతో నకిలీ కార్యక్రమం పెట్టి ఫారెస్ట్ ను కొట్టేయాలని కుట్ర చేశారన్నారు. కాగా, తాను ఏ పార్టీలో చేరబోనని.. తెలంగాణ జాగృతి కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

## సకాలంలో మేడారం పనులు పూర్తి చేయాలి: సీతక్క

**దశ, ములుగు:** సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మంత్రులు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ను పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై సూచనలు చేసారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలి. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నాం. ముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు ప్లాన్ పై ముందుకు వెళ్తాం. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తాం. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామని అన్నారు.

**కవిత ఎపిసోడ్ కుటుంబ డ్రామా:** కవిత ఎపిసోడ్ ఒక పెద్ద రాజకీయ కుటుంబ నాటకమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కెసిఆర్ కుటుంబ సమస్యను పరిష్కరించుకోలేని బలహీన పరిస్థితుల్లో ఉన్నాడా ? అవినీతి సొమ్ము, అక్రమ సంపాదన పంపకాల్లో వచ్చిన తేడాలతోనే కేసీఆర్ కుటుంబ సభ్యులు గొడవలు పడుతున్నారు.

## గణపతి ఆశీస్సులు ప్రజలలో సంతోషాలు నింపాలి మేక మహేందర్ రెడ్డి

**దశ, పెద్ద అంబర్పేట:** గణపతి దేవుడి ఆశీస్సులు ప్రజలలో సంతోషాలు నింపాలని మైత్రి కుటీర కాలనీ మాజీ అధ్యక్షులు మేక మహేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గణేష్ నవరాత్రుల లో భాగంగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని మైత్రి కుటీర్ లో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో కాలనీ మాజీ అధ్యక్షులు మేక మహేందర్ రెడ్డి, మహేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మాగంటి వెంకటరామయ్య - సరిత, శివాజీ డోలే - రాధికా, ఏ. కరుణాకర్ రెడ్డి - హరిత, కరణం అనూప్ చక్రవర్తి - కుసుమ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## ఒకేరాశిలోకి కుజుడు, సూర్యుడు, బుధుడు..!



**దశ, హైదరాబాద్:** వేద జ్యోతిషశాస్త్రంలో కాలానుగుణంగా గ్రహాల సంచారం అనేక యోగాలను తీసుకురానున్నాయి. ఒక రాశి నుంచి మరొక రాశికి గ్రహాల సంచారం త్రిగ్రహి, చతుర్గ్రాహి యోగాలను ఏర్పడనున్నాయి. అక్టోబర్‌లో కుజుడు, సూర్యుడు, బుధుడు మూడుగ్రహాలు ఒకే రాశిలో కలిసి ఉంటాయి. ఇది త్రిగ్రహి యోగం ఏర్పడనున్నది. అక్టోబర్ 13న కుజుడు తులారాశిలోకి ప్రవేశించనున్నాడు. అక్టోబర్ 17న సూర్యుడు తులారాశిలోకి ప్రవేశిస్తాడని, అక్టోబర్ 3న బుధుడు తులారాశిలోకి ప్రవేశించనున్నాడు. తులారాశిలో కుజుడు, బుధుడు, సూర్యుడి గొప్ప సంయోగంతో తులారాశిలో మూడు ప్రధాన గ్రహాల సంయోగం కారణంగా.. కొన్ని రాశుల అదృష్టంలో పెద్ద మార్పు కనిపించనున్నది. ఆర్థిక లాభం, పనిలో విజయం సాధించే అవకాశాలు బాగా ఉంటాయి.

# ఇక అభివృద్ధి మహబూబ్‌నగర్ చూస్తారు

**ఎస్‌జీడీ - కార్నింగ్ టెక్నాలజీస్ సంస్థ నిర్మించిన నూతన యూనిట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్**

**దశ, మహబూబ్ నగర్:** కరవు, కాటకాలతో అల్లాడుతున్న ఉమ్మడి పాలమూరు పేదరికాన్ని పరిశీలించడానికి విదేశాల నుంచి బృందాలు వచ్చే పరిస్థితి నుంచి జిల్లాను సమున్నత స్థానంలో నిలబెట్టడం తన నైతిక ధర్మమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దశాబ్దాల కరవు, వెనుకబాటుతనం, వలసల నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి రూపంలో దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్య, నీటి పారుదల, ఉద్యోగ ఉపాధి రంగాల్లో ఉమ్మడి పాలమూరును ఉన్నత స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని వేముల గ్రామంలో ప్రఖ్యాత ఎస్‌జీడీ కార్నింగ్ టెక్నాలజీస్ సంస్థ నిర్మించిన నూతన యూనిట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోసీఎం మాట్లాడుతూ.. "రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లాకు నూతన పరిశ్రమలకు రాబోతున్నాయి. స్థానిక యువతకే కాదు, రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ జిల్లా వేదిక కాబోతోంది అన్నారు. హైదరాబాద్ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణా రావు గారి తర్వాత 70 ఏండ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడు. ఈనాటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పాలమూరు జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరుచేశాం. మొదటి యంగ్ ఇండియా స్కూలుకు షాద్‌నగర్‌లోనే శిలాఫలకం వేశాం. భూములు కోల్పోతున్న రైతులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి. మంత్రిగారు పది రోజులు టైమ్ తీసుకొని రైతులతో మాట్లాడాలి. భూమి కోల్పోయే ప్రతి రైతును పిలిచి మాట్లాడాలి. వారికి న్యాయం చేద్దాం. కలెక్టర్ ద్వారా అండర్ టేకింగ్ ఇప్పించాలి. పాలమూరు రైతాంగానికి నష్టం జరిగితే నాకు, నా మంత్రులు, ఎమ్మెల్యేలకు నష్టం జరిగినట్లే. మీకు న్యాయం చేసే బాధ్యత నాది అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి , ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి , లోక్‌సభ సభ్యుడు డాక్టర్ మల్లు రవి , ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



**వచ్చే రెండేళ్లలో మరో నాలుగున్నర లక్షల**

**ఇందిరమ్మ ఇండ్లు: సీఎం రేవంత్ రెడ్డి..**

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** గడిచిన పదేండ్లలో ఏటా రెండు లక్షల ఇండ్లు కట్టినా రాష్ట్రంలో ఇప్పటికి 20 లక్షల ఇండ్లు పూర్తయ్యేవని, తాము మొదటి విడతగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని చెబుతూ, వచ్చే రెండేండ్లలో మరో నాలుగున్న లక్షల ఇండ్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బెండాలపాడులో ఇందిరమ్మ ఇండ్ల పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకున్న

దశ
నిజం.. నిర్భయంగా..

02
గురువారం
4-9-2025
WWW.
DASHANEWS
.COM




## మందు బాబులకు అలెర్ట్...

దశ, హైదరాబాద్: గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో వైన్ షాపులు రెండు రోజులు మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే.. స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్ లకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు, భక్తులు ఇబ్బందులు లేకుండా నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు దోహదపడనున్నాయి.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

❖ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**దశ సూర్యాపేట ప్రతినిధి :** అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. బుధవారం బుదవారం చివ్వేంల మండలంలోని తిమ్మాపురం, పాండ్య నాయక్ తండా, బాలకి తండా, జెండా భవ్ సింగ్ తండా గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ నాయుడు, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ధారవత్ నాగు నాయక్, చత్రు నాయక్, మహేందర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నారెడ్డి మధు సుధన్ రెడ్డి, బొప్పని లలిత్ కుమార్, దయాకర్ రెడ్డి, కొమ్ము సతామ్మ, Sk జాని, నకరెకంటి సురేష్, బల్గురి పార్వతి సురేష్, గుర్రం వీర రెడ్డి Sk మస్తాన్,గొట్టిపర్తి కోటయ్య, కొండా సోములు,సగరపు దుర్గయ్య,దారావత్ సైదా, ధారవత్ సోమని నాయక్, మాజీ ఉప సర్పంచ్ ధారవత్ బాబు నాయక్, హనుమాన్ నాయక్, హరి బాబు నాయక్, నవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

❖ డబ్బులు ఇవ్వకుంటే చాటింగ్ బయట పెడతానని యువకుడి వేధింపులు

❖ మృతురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు

**దశ, ఎల్బీనగర్ :** డబ్బులు ఇవ్వకుంటే చాటింగ్ బయట పెడతానని యువకుడి వేధింపులు భరించలేక బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు.. వనస్థలిపురంలోని ఈశ్వరమ్మ కాంప్లెక్స్ లో బాణోతు అచ్చాలి అలియాస్ అచ్చమ్మ, చిన్న మున్నయ్య దంపతులు నివసిస్తున్నారు. వీరి రెండోవ కూతురు బాణోతు నందు(21) బీటెక్ ఫైనలియర్ చదువుతున్నది. కాగా, బుధవారం నందు ఇంటిలోని పైకప్పుపై ఉన్న ఇనుప రాడ్డుకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. తన కూతురు ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నాయని మృతురాలి తల్లి అచ్చమ్మ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తన కూతురు నందుకు కొద్దిరోజుల క్రితం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం మూన్ల నాయక్ తండాకు చెందిన ధరావత్ వినీత్ ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాసే సమయంలో పరిచయమయ్యాడని తెలిపారు. నందు ఫోన్ నెంబర్ తీసుకుని తరుచుగా ఫోన్లు చేస్తూ, మెసేజ్ లు చేస్తూ, అప్పుడప్పుడు బలవంతగా ఫోన్ పే ద్వారా డబ్బులు వెయ్యమని బెదిరించే వాడని, డబ్బులు పంపకపోతే తనతో చేసిన చాటింగ్ లను బయట పెడతానని బెదిరించేవాడని చెప్పారు. వినీత్ వేధింపులను తట్టుకోలేక తన కూతురు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. మృతురాలి తల్లి ఫిర్యాదుతో వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం

**దశ సూర్యాపేట ప్రతినిధి :** గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం తాళ్లగడ్డ పాత డీఎస్పీ ఆఫీస్ సందులో ఉచిత వైద్య శిబిరాన్ని అనారోగ్యానికి గురైన పేద ప్రజలకు యువ డాక్టర్ బూర శివ కుమార్ గౌడ్ నిర్వహణలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కేక్కిరేణి సత్యనారాయణ, బూర వెంకన్న,డాక్టర్లు అయిత గోని సందీప్, వట్టి కొండ త్రినాథ్, శ్రీ ప్రియ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బూర వంశీ, రాపర్తి శ్రీకాంత్ కక్కిరేనీ శివ సంకీర్తే, బైరు మణిదీప్, వీరమను, నర్సింగ్ సందీప్, కక్కిరేణి దేవేందర్, పర్వతపు గణేష్, విజయ్ భాస్కర్, నవీన్, వెంకటేష్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## రిజర్వేషన్ల జోలికి వేస్తే..

❖ లంబాడీల ఉగ్రరూపం చూస్తారు: ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో ఆందోళన

**దశ, ఎల్బీనగర్:** రాజ్యాంగంకల్పించినరిజర్వేషన్లజోలికివస్తేమాఉగ్రరూపం చూస్తారని గిరిజనులు, లంబాడీ సంఘాల నాయకులు హెచ్చరించారు. లంబాడీలకు రిజర్వేషన్ హక్కు తొలగించాలని సుప్రీంకోర్టులో తెల్ల వెంకటరావు, బాబురావు పిటిషన్ వేసినందుకు నిరసనగా.. లంబాడీ హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సమితి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారి దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. వెంటనే అక్కడికి వెళ్లిన ఎల్ బి నగర్ పోలీసులు అడ్డుకొని దిష్టిబొమ్మను లాక్కున్నారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కుట్రల వెనుక మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. రిజర్వేషన్ల జోలికి వస్తే లంబాడీల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం వెంకట్ రావు, బాబురావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు శివ నాయక్, భరత్, సుధీర్ చక్రవర్తి, శ్రీనివాస్ నాయక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

**దశ, ఎల్బీనగర్ :** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో అభ్యర్థుల నుంచి డిగ్రీ అడ్మిషన్లు స్వీకరిస్తున్నారు. హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో అడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి అంబేద్కర్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్టడీ సెంటర్ లో బీబీఏ, బీఎల్ఐసీ డిగ్రీ కోర్సులతోపాటు పీజీ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. స్టడీ సెంటర్ లో లభిస్తున్న కోర్సుల వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌బాబు వివరించారు. ప్రస్తుతం స్టడీ సెంటర్ లో మొత్తం 1987 అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం ప్రథమ సంవత్సరంలో 545 అడ్మిషన్లు వచ్చాయన్నారు. సెప్టెంబరు 12లోగా వెయ్యి అడ్మిషన్లు పూర్తి చేయాలని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ బానోతు ధర్మానాయక్ కోరారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నర్సయ్య, కౌన్సిలర్లు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి

❖ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

**దశ సూర్యాపేట ప్రతినిధి:** జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని, పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం పత్తి రైతులను సమాధి చేయడంలో భాగమేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం పై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ సైదా, మందాడి రామ్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యూరియా సమస్యను వెంటనే పరిష్కరించాలి

**దశ,తుంగతుర్తి:** తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలలో యూరియా కొరతను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సూర్యాపేట ఆర్డీవో కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల వలన రాష్ట్రంలో యూరియా కొరత సృష్టించబడినది ఆయన ఆరోపించినారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మన్న, డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, మామిడి సుధాకర్,రాయిల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

❖ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు

**దశ సూర్యాపేట ప్రతినిధి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా, చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతిఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య ఉత్సాహంగా పాల్గొనాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వేంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుదవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని 47 వ వార్డులో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పోలగాని ధనుంజయ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాల వద్ద ఆయన జిల్లా నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సలిగంటి వీరేంద్ర, సలిగంటి శ్రీనివాస్, ఎండి అబిద్, పల్స మల్సూర్ గౌడ్, బండపల్లి శ్రీనివాస్, నూకల శైలేందర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు తండు సతీష్ గౌడ్, బైరు శ్రీశైలం, రాజేష్, శివ, నాగరాజు, పగిళ్ళ గౌతమ్, గోనె సాయి కిరణ్, పగిళ్ళ రాహుల్, షేక్ నజీర్, అశోక్, శ్యామ్, వివేక్, శ్రీకాంత్, శ్రవణ్, రిథిన్, శశి శ్రీకాంత్, అనిల్, పేరాల లక్ష్మణ్ రావు, శ్రీను నాయక్, ఆనంతుల వేణు గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ఘనంగా పూజలు

**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండల కేంద్రంలోని బుధవారం పెరమళ్ళ చింత ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రాంగణంలో ప్రతిష్ఠించిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాధునికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించినారు. శ్రీ పట్టాభి సీతా రామాలయ కమిటీ చైర్మన్ ఎనగందుల సంజీవ గుడి డైరెక్టర్లు గణనాధునికి పూజలు చేశారు . ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ డైరెక్టర్లు తల్లాడ కేదారి, గునిగంటి రమేష్ గౌడ్, బొంకూరి శ్రీలత, సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినపల్లి రాములు, కొండరాజు పూజారులు, భక్తులు పాల్గొన్నారు.





## బాలాపూర్ గణేషుడిని దర్శించుకున్న అధికారులు

**దశమేడ్చల్ మల్కాజిగిరి:** బాలాపూర్ గ్రామంలో కొలువైన అతిపెద్ద వినాయకుడికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్. జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ హైదరాబాద్ కలెక్టర్ హరి చందన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు ఇతర ఉన్నత అధికారులు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం. నిరంజన్ రెడ్డి మరియు నిర్వాహకులు కలిసి శాలువా తో సత్కరించి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని పరిశీలించారు.

**గణేష్ ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి పెద్దంబర్పేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన గణపతుల వద్ద పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు కంచెల సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పసుల రాజేందర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. -(దశ, పెద్ద అంబర్పేట్ )**

